

అజయ్ గానం.. కళాకారులతో కలిసి పాట పాడుతున్న ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్

సంక్షేమ సారథిని తమ చరవాణిలో బంధిస్తున్న అభిమానులు..



## ఖమ్మం సభ సైడ్‌లైట్స్

- అనుకున్నదానికంటే అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు.
- మహిళలు, యువతీ యువకులు ముందుగానే వచ్చి సీఎం రాకకోసం ఎదురుచూశారు.
- సీఎం రాక కంటే ముందు మంత్రి అజయ్‌కుమార్ కళాకారులతో కలిసి పాటలు పాడి, డ్యాన్స్‌లు వేసి అలరించారు.
- సాయంత్రం 4:31 గంటలకు సీఎం కేసీఆర్ సభా స్థలానికి చేరుకున్నారు. 4:40 గంటలకు సభా వేదికపైకి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు.
- సాయంత్రం 5:05 గంటలకు సీఎం ప్రసంగం ముగిసింది.
- వేదిక మీదకు సీఎం రాగానే ప్రజలు ఒక్కసారిగా ఈలలు వేసి కేరింతలు కొట్టారు. 'జై కేసీఆర్' నినాదాలతో సభాస్థలి మార్మోగింది.
- మంత్రి అజయ్ సహా జిల్లా నాయకుల పేర్లను ప్రస్తావిస్తున్నప్పుడు యువత కేరింతలతో సందడి చేశారు.
- ఖమ్మం జిల్లాతో తనకున్న అనుబంధాన్ని సీఎం ప్రస్తావించిన ప్రతిసారీ ప్రజలు తమ అభిమానాన్ని తెలియజేశారు.
- బీజేపీ, కాంగ్రెస్‌లపై సీఎం పంచ్ డైలాగులు వేసినప్పుడు జనాలు 'జై తెలంగాణ' నినాదాలు చేశారు.
- ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడే సమయంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను సీఎం కేసీఆర్ ఆసక్తిగా గమనించారు.
- సీఎం కేసీఆర్ ఉర్దూలోనూ ప్రసంగించారు. మంత్రి అజయ్‌కుమార్ కూడా తెలుగు, ఉర్దూ భాషల్లో మాట్లాడి ఖమ్మం అభివృద్ధిని వివరించారు.
- అప్పట్లో నీళ్లు కావాలంటే ట్యాంకర్లలో తెచ్చేవారని, ఇప్పుడు ట్యాపులు తిప్పితే నీళ్లు వస్తున్నాయని అనగానే ప్రజలు చప్పట్లతో మార్మోగించారు.
- గాయకులు, కళాకారులు తమ ఆటాపాటలతో ప్రజలను ఉర్రూతలూగించారు.
- సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో వస్తున్న దృశ్యాలను సభా ప్రాంగణంలో ఉన్న ప్రజలు తమ సెల్‌ఫోన్లతో ఫొటోలు తీసుకున్నారు.

అభిమానం.. : ఒంటిపైనే తన అభిమాన సీఎంను అచ్చు వేసుకునేలా చేసింది..






కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న ప్రజలు



ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్ వేదిపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థులు, ఇతర ప్రజా ప్రతినిధులు



మాట్లాడుతున్న మంత్రి., ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. నగరంతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండాలు, కండువాలు, టోపీలు ధరించి రావడంతో సభా ప్రాంగణం గులాబీమయమైంది. వేదికపైకి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగిడగానే 'జై కేసీఆర్.. జై జై కేసీఆర్' అనే నినాదాలు మారుమోగాయి. ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దామని, ఆనాటి ఖమ్మాన్ని, ఈనాటి ఖమ్మం అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగాన్ని ప్రజలు శ్రద్ధగా విన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరడంతో ప్రజలు చేతులెత్తి మద్దతు పలికారు. – ఖమ్మం, నవంబర్ 5

- ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం
- భారీగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు
- సభలో 'జై కేసీఆర్.. జైజై కేసీఆర్' అంటూ నినాదాలు

# ఖమ్మం గులాబీ వనం

జజ్జనకరి జనారే.. మళ్లీ సీఎం కేసీఆరే... అంటూ మహిళల నృత్యం







వామ్మో.. ఎంత మంది జనమో... ఫొటో తీసి దాసుకుందాం...





ప్రగతి రథసారథిని చూసిన ఆనందంలో యువత కేరింతలు..

